క్లుప్తంగా

నేడు ప్రెస్‌క్లబ్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులు, వారి కుటుంబ సభ్యుల కోసం కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారం ప్రారంభమవుతుందని అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య తెలిపారు. శుక్రవారం ఉదయం ప్రెస్‌క్లబ్‌లో ఈ కార్యక్రమాన్ని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, హనుమకొండ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రతి రోజు 150 మందికి కంటి పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి

హసన్‌పర్తి: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసైపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారపల్లి రాంచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవికి కౌశిక్‌రెడ్డిని సీఎం ప్రతిపాదించగా గవర్నర్ రద్దు చేశారని గుర్తుచేశారు. కౌశిక్‌రెడ్డి నేర చరిత్ర కలిగి ఉండడంతోనే ముఖ్యమంత్రి సిఫార్సును గవర్నర్ తిరస్కరించారని పేర్కొన్నారు. అది మనసులో పెట్టుకుని గవర్నర్‌పై కౌశిక్‌రెడ్డి అనుచితంగా మాట్లాడారని తెలిపారు.

ఆటో డ్రైవర్లకు దుస్తుల అందజేత



హసన్‌పర్తి: ఒకటవ డివిజన్ ముచ్చర్లలో ఆటో డ్రైవర్లకు గురువారం దుస్తులు అందజేశారు. ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఆటో డ్రైవర్లందరూ లైసెన్స్‌లు కలిగి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు విక్టర్ బాబు, నాయకులు మట్టెడ పాల్, చిర్ర రాజేష్, శ్రవణ్, సతీషచారి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ



కాశిబుగ్గ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శివనగర్ ఇందిరాగాంధీ బొమ్మవద్ద శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, డిక్షనరీలు, పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్స్‌లు, పెన్నులు, పెన్సిళ్లను వరంగల్ ఎస్సీ సెల్ చైర్మన్ రేణుకుంట్ల శివకుమార్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో సంగి ఏలేందర్, రాచర్ల రాజేందర్, కేశపాక రాజ్, మోహన్, జమున, శేఖర్, కృష్ణ, శివ, రాజేష్‌బాబు, అరవింద్ పాల్గొన్నారు.

పదవీ విరమణ సహజం



హసన్‌పర్తి: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. 66వ డివిజన్‌లో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహించిన కట్టమల్లు పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా కట్టమల్లును గురువారం సన్మానించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేందర్, వాటర్‌మెన్ దామోదర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నరేందర్, తదితరులు

కాశిబుగ్గ: వరంగల్ 18వ డివిజన్ చెన్నారెడ్డి కాలనీలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు గబ్బెట పరమేష్, మంద కుమార్, దేవునూరి చిన్ని, విజయ్, సప్పిడి కరుణాకర్, జక్కం రాజు, వడ్డేపలి శ్రీకాంత్, విగ్రహదాత సుబ్బారావు, జాగృతి నాయకులు విజయ్‌కుమార్, బాబు, రాజేందర్, ఎండి.యాసిన్ తదితరులు ఉన్నారు.

రోడ్డు కాంట్రాక్టర్‌పై ఫిర్యాదు

ఖిలా వరంగల్: పడమరకోట జంక్షన్ నుంచి చింతల్ వాకింగ్ గ్రౌండ్‌వరకు రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కాగా, రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్నాయని తమ అనుమతి లేకుండా తమ వ్యవసాయ భూమిలోని పూర్వీకుల సమాధులను కూల్చివేసిన కాంట్రాక్టర్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితులు పోశాల రాధమ్మ కోరారు. ఈమేరకు మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.

మురిసిన మువ్వన్నెల జెండా

బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, తదితరులు



మామునూరు పీటీసీలో ప్రిన్సిపాల్ పూజ



వ్యవసాయ మార్కెట్‌లో అధికారి బి.వి.రాహుల్



వరంగల్ కోర్టు ప్రాంగణంలో జెండాకు గౌరవ వందనం చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి రాధాదేవి



గణతంత్ర దినోత్సవ వేడుకలను నగరవ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం, జాతీయ నాయకుల త్యాగాలు, సేవలను గుర్తుచేసుకున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



12వ డివిజన్ గాంధీనగర్‌లో..



గోవిందరాజుల గుట్ట వద్ద..



సోమిడిలో పిల్లలకు స్వీట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్‌రెడ్డి, తదితరులు



అలంకార్ జంక్షన్‌లో టూవీలర్ మెకానికల సంఘం ఆధ్వర్యంలో..



కాజీపేట రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో..



వరంగల్ చింతల్‌లో..



ప్రెస్‌క్లబ్‌లో..



జెండాకు వందనం చేస్తున్న ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న కాజీపేట తహసీల్ కార్యాలయ సిబ్బంది



బీజేపీ హనుమకొండ కార్యాలయంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, నాయకులు



ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాలలో..

ప్రైవేట్ ఉపాధ్యాయులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి



పులి శ్రీనివాస్‌తో నూతన జిల్లా కమిటీ

హన్మకొండ: ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు రూ.10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. హనుమకొండ కిషన్‌పురలో అసోసియేషన్ హనుమకొండ జిల్లా సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకుల సంక్షేమానికి రూ.100 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మందారపు సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా బొజ్జం శ్రీనివాస్, క్యాతం సతీష్, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి జయవర్ధన్, కోశాధికారిగా ముత్యాల యుగేందర్ ఎన్నికయ్యారని శ్రీనివాస్ గౌడ్ వివరించారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్యాట శ్రీనివాస్, నాయకులు బీరం సంజీవ్, యుగేందర్, రమేష్, ఎం.సతీష్, జయవర్ధన్, కిషన్, ఎర్రం రమేష్ పాల్గొన్నారు.

వృద్ధుడికి గాయాలు

వరంగల్ రూరల్: ఏనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన నాగబెల్లి శేఖర్ గురువారం తన ఇంటి నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా వాహనం ఢీకొట్టడంతో గాయాలపాలయ్యాడు. ఈమేరకు చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. బాధితుడి కుమారుడు నాగబెల్లి ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజన్‌బాబు తెలిపారు.

రైతాంగ హామీలను అమలు చేయని కేంద్రం



బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

వరంగల్ చౌరస్తా: కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వరంగల్ ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా నాయకుడు రాచర్ల బాలరాజు జెండా ఊపి మోటార్ సైకిల్ ర్యాలీని గురువారం నిర్వహించారు. స్టేషన్ రోడ్డు, చౌరస్తా, జేపీఎన్ రోడ్డు, మండిబజారు, పోచమ్మమైదాన్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం పోచమ్మ మైదాన్ మైదానంలో సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు ఈసంపల్లి బాబు వీరగోని శంకరయ్య ఎండి.ఇస్మాయిల్ సూదమల్ల భాస్కర్, చిర్ర సూరి రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసిన మూడు వ్యవసాయ నల్లచట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు కృష్ణారెడ్డి, కోరబోయిన కుమారస్వామి, రాజయ్య, మొగిలి, ఐలయ్య, పాణి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ, జిల్లా అధ్యక్షుడు దయాకర్, నాయకులు రాజేందర్, సుమన్, నరసింహరావు పాల్గొన్నారు.

నిట్‌లో వసంత పంచమి వేడుకలు



కాజీపేట అర్బన్: నిట్ వరంగల్‌లో వసంత పంచమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాతకు విద్యార్థులు, అధ్యాపకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా హారతి ఇచ్చారు. రంగోళి, భక్తి గీతాలాపన, దాండియా ఆటలతో విద్యార్థులు అలరించారు. అలాగే, న్యూశాయంపేటలోని సరస్వతి శిశుమందిర్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

శ్వేతార్కలో..



కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో వసంతపంచమి వేడుకలను గురువారం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు ఐనవోలు అనంతమల్లయ్యశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జ్ఞాన సరస్వతి దేవికి ఆలయ పండితులు ప్రత్యేక పూజలు జరిపించారు.

వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని బైక్‌ర్యాలీ



బైక్ ర్యాలీ తీస్తున్న రైతు సంఘం నాయకులు

హన్మకొండ చౌరస్తా: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని ఏఐకేఎఫ్, ఏఐకేఎస్ రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వేయిస్తంభాల గుడి నుంచి కాళోజీ సెంటర్ వరకు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు హంసారెడ్డి, చుక్కయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్రం మూడు చట్టాలను అక్రమంగా తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. స్వామినాథన్ కమిషన్ సూచన మేరకు సీ2 ప్లస్ 50శాతం ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలను గ్యారెంటీ చట్టం చేయాలని, కౌలు రైతుల రుణాలు, విద్యుత్ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 60 ఏళ్లు నిండిన రైతులకు రూ.5వేల ఫించన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుదర్శన్, నరేష్, సాంబరాజు, సారంగపాణి, శ్రీనివాస్, మల్లేష్, సుధాకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ విద్యార్థులకు నగదు అందజేత



నగదు అందజేసిన బట్టు నరేష్

విద్యారణ్యపురి: హనుమకొండలోని పెట్రోల్‌పంపు ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో హనుమకొండలోని సర్క్యూట్ గెస్ట్‌హౌస్ కాలనీ కెనరాబ్యాంకు బ్రాంచీ మేనేజర్ బట్టు నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాజ్యోతి స్కీం కింద విద్యలో ప్రతిభ చూపిన ఐదుగురు విద్యార్థులకు రూ.25 వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో చదివి ప్రయోజకులు కావాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మావతి, టీఎస్‌పీటీఏ జిల్లా జనరల్ సెక్రటరీ ఏకాంతం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమ సమాజానికి కృషి చేయడం అభినందనీయం



మాట్లాడుతున్న చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

న్యూశాయంపేట: ఆదర్శవంతమైన సమసమాజ నిర్మాణం కోసం జమాతే ఇస్లామీ హింద్ (జేఐహెచ్) చేస్తున్న కృషి అభినందనీయమని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కొనియాడారు. వరంగల్ నగరంలోని చింతల్ ఈద్గా మైదానంలో జేఐహెచ్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ మండల జేఐహెచ్ అధ్యక్షుడు మహ్మద్ అజారుద్దీన్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చీఫ్‌విప్ మాట్లాడారు. యువత సన్మార్గంలో పయనించి రాష్ట్ర దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. జేఐహెచ్ జాతీయ కార్యదర్శి టి.ఆరీఫ్ అలీ మాట్లాడుతూ 75ఏళ్లుగా దేశాభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్నట్లు వివరించారు. బహిరంగ సభలో రాష్ట్ర అధ్యక్షుడు హమీద్ మహ్మద్ ఖాన్, ఎస్ఐఓ జాతీయ అధ్యక్షుడు రమీస్, తదితరులు పాల్గొన్నారు.

గుమస్తాలకు ఖాతా కార్డుల పంపిణీ



బాండ్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

వరంగల్ రూరల్: ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ టాటా ఏఐజీ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రూప్ యాక్సిడెంట్ పేరుతో కొత్తగా అందుబాటులోకి తెచ్చిన పథకాన్ని ప్రథమంగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో ప్రవేశపెట్టినట్లు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి వెల్లడించారు. ఈమేరకు యార్డుల్లో పనిచేస్తున్న సుమారు 400మంది గుమస్తాలకు ఇన్సూరెన్స్ పాలసీ బాండ్లను, 25మంది గుమస్తాలకు సేవింగ్స్ ఖాతా కార్డులను వినియోగదారులకు అందజేసినట్లు ఆయన వివరించారు.

బీవీరావు ఆశయాలను కొనసాగిద్దాం



కోడిగుడ్లను పంపిణీ చేస్తున్న ప్రదీప్‌రావు, మార్తినేని ధర్మారావు, తదితరులు

కాజీపేట అర్బన్: పౌల్ట్రీ పితామహుడు డాక్టర్ బీవీ.రావు ఆశయాలను కొనసాగిద్దామని నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు తెలిపారు. బీవీరావు వర్ధంతి సందర్భంగా హనుమకొండ హంటర్‌రోడ్డులోని నెక్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెక్ జోనల్ చైర్మన్ ప్రదీప్‌రావు మాట్లాడుతూ పౌల్ట్రీ రంగం ఏర్పాటుతో రైతులకు ఆర్థిక చేయూతతో పాటు ఉపాధి లభించిందని అన్నారు. ఈ సందర్భంగా ఉడకబెట్టిన కోడిగుడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నెక్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్తినేని ధర్మారావు, నెక్ వరంగల్ జోనల్ మెంబర్లు టీ.సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రావు, మార్త రాంప్రసాద్, ఏ.చంద్రయ్య, పి.రాజేష్,రాజేశ్వర్‌రావు, రాజారావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు



ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని ఆర్యవైశ్య భవనంలో కన్యకా పరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు జరిగాయి. సీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వర చార్యులు.. కన్యకా పరమేశ్వరికి అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మంచాల కృష్ణమూర్తి, శ్రీనివాస్, ఐత కృష్ణమూర్తి, రావికంటి అశోక్, వంగపెల్లి అశోక్, సోమ ఓంప్రకాశ్, ప్రతాపని రవీందర్, వెంకటాద్రి, ఓరుగంటి విమల, మంచాల నాగరాణి, రావికంటి శ్రీదేవి, సోమవందన, సోమ చంద్రకళ, త్రివేణి పాల్గొన్నారు.

రంగనాథస్వామి ఆలయంలో..

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని రంగనాథస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామి మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యుల మంత్రోచ్ఛరణల మధ్య వేంకటేశ్వరస్వామి, ఆలివేలు మంగ, పద్మావతిలకు 108కలశాలతో సహస్ర కలశాభిషేకం పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, కార్యదర్శి చిలుపూరి సురేష్, కోశాధికారి సుల్తాన, సమ్మక్క, రామాచార్యులు, మల్లేషం, రవికుమార్, ప్రసాద్, ధర్మారెడ్డి, భాస్కర్, కవిత, రోజా, సృజన పాల్గొన్నారు.

మైనార్టీ ఎంప్లాయీస్ సమస్యలపై గళమెత్తాలి



న్యూశాయంపేట: మైనార్టీ రెగ్యులర్ ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయిస్ సమస్యలపై గళమెత్తి పోరాటం చేయాలని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (టీఎస్ – మెసా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ తోఫికుర్ రహమాన్ పిలుపునిచ్చారు. హనుమకొండ ములుగురోడ్డులోని ముస్లిం కమ్యూనిటీ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. త్వరలో టీఎస్ మెసా రీజినల్ మీటింగ్ వరంగల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కౌసర్ ఫారూఖీ, డాక్టర్ రాజ్‌మహ్మద్, సయ్యద్ అక్బర్, మదార్‌సాబ్, సిరాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

హన్మకొండ: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌ను ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ సూచించారు. దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో చేపట్టిన భారత రాజ్యాంగ యాత్రను హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం కూడలిలో వేణుగోపాల్, దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర కార్యదర్శి పూరెళ్ల రమేష్ జెండా ఊపి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో దళిత శక్తి ప్రోగ్రాం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ రాజేష్ మహరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు సాయిబాబా, రాజు, జిల్లా నాయకులు యుగంధర్ మహరాజ్, రాకేష్ మహరాజ్, రవీందర్ మహరాజ్, అమరేందర్ మహరాజ్, నరేష్ మహరాజ్, రాజు మహరాజ్, వేణు మహరాజ్, దినేష్ మహరాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా సుకన్య

హన్మకొండ చౌరస్తా: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మహిళా విభాగం జిల్లా కన్వీనర్‌గా హనుమకొండ పెద్దమ్మగడ్డకు చెందిన కొంటె సుకన్య నియమితులయ్యారు. ఈమేరకు ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ ప్రీతం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

మహిళా సాధికారత సాధించాలి

వరంగల్ చౌరస్తా: మహిళలు వ్యాపార, వాణిజ్య, రాజకీయ రంగాల్లో రాణించినప్పుడే రాష్ట్ర, దేశ భవిష్యత్ బంగారుమయం అవుతుందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ అన్నారు. వరంగల్‌లోని హంటర్‌రోడ్డులోని ఎలక్ట్రిక్ స్కూటర్ల సంస్థ ఓఖినోవా గ్రీన్ కామ్ ఆటో మోటివ్స్ 100 రోజుల సక్సెస్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ బీసీలు, బహుజనులు వ్యాపార, వాణిజ్య రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, బీజేపీ జిల్లా నాయకులు కుసుమ సతీష్, బీసీ నాయకులు భరత్ చంద్ర, సుభాష్, మైదం వీరస్వామి, జయరాం, మురళి, భవాని, విజేందర్ పాల్గొన్నారు.

పురవీధుల్లో వేంకటేశ్వర స్వామి ఊరేగింపు



భక్తులకు దర్శనమిస్తున్న వేంకటేశ్వర స్వామి

వరంగల్ చౌరస్తా: బ్రహ్మోత్సవాల్లో భాగంగా వరంగల్ రామన్నపేట బట్టలబజారులోని వేంకటేశ్వర దేవాలయంలోని స్వామి వారిని శేష వాహనంపై రెండో రోజు గురువారం సాయంత్రం పురవీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శనం కల్పించారు. చిన్న జీయర్‌స్వామి శిష్య బృందం, రాఘవాచారి మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ అర్చకుల సమక్షంలో అగ్నిప్రతిష్ట, గరుడహోమం, ధ్వజారోహణం కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ఆవరణలో బేరి తాడనం, దేవత ఆహ్వాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, ఈఓ ఎలపాటి రత్నాకర్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గందె గోవిందరాజులు, గుమ్మడవెల్లి సత్యనారాయణ, సేవా సమితి సభ్యులు రవ్వ కృష్ణమూర్తి, రేపాల సురేష్ యాదవ్, నరసింహ రాములు, మాజీ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా సీతారాముల కల్యాణం



హన్మకొండ: హనుమకొండ స్నేహ నగర్ కాలనీలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం అధ్యయనోత్సవ, వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం కనుమ పండువగా జరిగాయి. తొలుత వసంత పంచమిని పురస్కరించుకుని సరస్వతిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ, దేవాలయ కమిటీ సభ్యులు బి.శశికాంత్ రెడ్డి, ఖండేరావు నర్సింహరావు, కె.వెంకట్రాం నర్సింహరావు, జి.వాసుదేవ్, టి.రామబ్రహ్మం, కె.బాలరాజు, కార్పొరేటర్ ఇమ్మడి లోహిత పాల్గొన్నారు.